క్లుప్తంగా

తాగునీటి సమస్య పరిష్కరించండి

కొండాపురం : మండల కేంద్రంలోని పునరావాస కాలనీలో 120 కుటుంబాలు నీరులేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్‌బాషా తెలిపారు. గురువారం స్థానిక పునరావాస కేంద్రంలో సీపీఐ నాయకులు, ఏఐటీయూసీ సంఘాల నాయకలు ఆందోళన చేసి మాట్లాడారు. మూడు రోజుల నుంచి రాత్రి రెండు గంటల వరకు మోటర్ వద్ద నిర్వాసితులు నీటి కోసం ఎదురుచూస్తున్నారు. ఈ కాలనీలో మూడు బోర్లు ఉండగా అందులో రెండు చెడిపోయాయి. వెంటనే బోర్లు మరమ్మతులు చేసి నీటి సమస్య పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

రక్తనిధి మెడికలాఫీసర్‌గా డాక్టర్ శుభశ్రీ



పులివెందుల రూరల్ : పులివెందుల ప్రభుత్వాసుపత్రిలోని రక్తనిధి మెడికలాఫీసర్‌గా డాక్టర్ శుభశ్రీ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తనిధిలో రక్త కొరత లేకుండా ఉండేలా, రక్తదాన శిబిరాల ఏర్పాటు కొరకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఎల్లప్పుడూ రక్తం అందుబాటులో ఉండేలా ప్రణాళికలు చేపడతామన్నారు.

వాటర్‌షెడ్ పనుల పరిశీలన



చెక్‌డ్యాం పనులను పరిశీలిస్తున్న అధికారి శ్రీనివాసరాజు

తొండూరు : మండలంలోని సంతకొవ్వూరు, ఊడవగండ్ల గ్రామాల్లో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన వాటర్‌షెడ్ పనులకింద చేపట్టిన అమృత్ సరోవర్, పెద్ద ఊటకుంట, చిన్న ఊటకుంట, సిమెంటు బెంచీల పనులను మైక్రో వాటర్ షెడ్ అధికారి శ్రీనివాసరాజు పరిశీలించారు. కార్యకరమంలో వాటర్‌షెడ్ చైర్మన్, కమిటీ సభ్యులు, వాటర షెడ్ అధికారులు, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ ఇంజనీరు తదితరులు పాల్గొన్నారు.

సీమవాసులు మంచివారు



మెజిస్ట్రేట్ హరిబాబును సన్మానిస్తున్న న్యాయవాదులు

కమలాపురం : రాయలసీమ ప్రాంత వాసులు చాలా మంచివారని కమలాపురం జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ హరిబాబు తెలిపారు. కృష్ణాజిల్లా నూజివీడుకు బదిలీపై వెళ్లిన ఆయనను బార్ అసోసియేషన్, న్యాయవాదుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ హరిబాబు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి రావాలంటే చాలా బాధ పడుతూ వచ్చానన్నారు. అయితే ఇపుడు బదిలీపై తిరిగి వెళ్లాలంటే మనసు ఒప్పుకోవడం లేదన్నారు. రాయలసీమ వాసులు చాలా మంచి వారన్నారు. కమలాపురం నగర పంచాయతీ స్టాండింగ్ కౌన్సిల్ రవీంద్రప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఏజీపీ గురవయ్య, అడ్వకేట్స్ పుష్పరాజు, మహేశ్వర్‌రెడ్డి, ఉదయ్‌కిరణ్ తదితరులు మెజిస్ట్రేట్‌ను సన్మానించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



మాట్లాడుతున్న ఏపీఎస్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డీఎస్‌ఏ బాషా

ఎర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఏపీఎస్‌పీఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ బీవీ రామిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీపీపీలోని ప్రాజెక్టు ఆసుపత్రిలో హోలీస్టిక్ ఆసుపత్రి వారు గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. ఆర్టీపీపీలో విధులు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళ విభాగం సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఏపీఎస్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డీఎస్ఏ బాషా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ కే రాధాకృష్ణ, ఆర్టీపీపీ సీఈ మురళీకృష్ణ, ఎస్ఈ శ్రీధర్, ఫ్యాక్టరీ మేనేజర్ సిద్దయ్య, డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

వేల్పుల చెరువు వద్ద ప్రత్యేక పూజలు

వేముల : మండలంలోని వేల్పుల చెరువు వద్ద వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. చిత్రావతి నది నుంచి లింగాల కుడి కాలువకు నీటిని విడుదల చేస్తున్న సందర్భంగా పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేల్పుల చెరువుకు నీటిని తరలించేందుకు కృషి చేసిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు



పులివెందుల : కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



నల్లపురెడ్డిపల్లెలో స్టిక్కర్లను ప్రదర్శిస్తున్న ఎంపీపీ వరలక్ష్మి, తదితరులు

పులివెందుల రూరల్ : జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ వరలక్ష్మి తెలిపారు. మండలంలోని నల్లపురెడ్డిపల్లె దళితవాడ ప్రాంతంలో గురువారం ఎంపీపీ వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, రామమల్లేశ్వరరెడ్డి, డిష్ వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకే చేర్చారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం చేశారని.. పేద ప్రజల గురించి ఏనాడూ ఆలోచించలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని.. దీన్ని జీర్ణించుకోలేక టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర హాలు ప్రాంతంలో గురువారం జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ – జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో ఆయన కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వీరారెడ్డి, పద్మనాభరెడ్డి, సంపత్, దశరథ్, రమేష్, బాషా, తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : ముఖ్యమంత్రి జగనన్నతోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని గండి కొవ్వూరు సర్పంచు మోపూరి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ఓబుళనాయునిపల్లెలో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు యోగాంజనేయులు, పార్టీ కార్యకర్తలు ఓబులేసు, నాయుడూ నాయక్, ప్రతాప్, చాంద్‌బాషా, శశి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని మాజీ కోఆప్షన్ మెంబర్ బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. గురువారం వేంపల్లెలోని మూడవ సచివాలయ పరిధిలో జగనన్న మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు.

నేడు చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ఉదయం చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వి.ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్ధములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుట, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్‌ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే ఆసుపత్రిలో 24 గంటలు ఎండోస్కోపీ, కోలనోస్కోపీ పరీక్షలతోపాటు గ్యాస్ట్రబుల్ తీవ్రత తెలుసుకోవడం, చిన్నపిల్లలు నాణేలు, పిన్నులు, సూదులు, ముక్కలు మింగితే తీయడం జరుగుతుందని.. ఎసోఫజీల్ వెరిసెస్‌కు ఎండోస్కోనిక్ బాండిన చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 08568 286189, 9963170177 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

అర్హత ఉన్న హెల్పర్లకు పదోన్నతి కల్పించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకురాళ్లు

కమలాపురం : అర్హత ఉన్న ఐసీడీఎస్ హెల్పర్లకు పదోన్నతి కల్పించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు ఎస్.మంజుల డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ నారాయణరెడ్డికి ఆమె వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని చిలంకూరు సెక్టారులో మాలేపాడు గ్రామంలోని రెండవ అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తూ పదవీ విరమణ చేయడం జరిగిందన్నారు. ఖాళీగా ఉన్న ఆ పోస్టును అర్హులైన, సీనియార్టీ ఉన్న హెల్పర్లతో కాకుండా ఎలాంటి అర్హతలు లేని హెల్పర్‌తో కమలాపురం ఐసీడీఎస్ అధికారులు లాలూచీ పడి ఆ పోస్టును కట్టబెడుతున్నారని ఆమె ఆరోపించారు. సీనియార్టీ ప్రకారం పదోన్నతి కల్పించకుండా ఇష్టం వచ్చినట్లు అక్రమాలకు పాల్పడుతున్న ఐసీడీఎస్ అధికారుల పట్ల చర్యలు తీసుకోవాలని ఆమె అందులో పేర్కొన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు చేస్తామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకురాళ్లు రాణి, పద్మజ, రమణమ్మ, యశోద, నరసమ్మ, పార్వతమ్మ, విశ్వనాథమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న డాక్టర్ మూల వెంకటరమణారెడ్డి

వేంపల్లె : ఇడుపులపాయలోని దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ మూల వెంకటరమణారెడ్డి గురువారం ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే టిక్కెట్ విద్యావేత్తలకు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరిలో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

సచివాలయాల్లో స్పందన ఫిర్యాదులు ఇవ్వాలి

పెద్దముడియం : ప్రజలు వివిధ సమస్యల పరిష్కారానికి సంబంధించి స్పందన ఫిర్యాదులను తమ పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇవ్వాలని తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు ఉద్యోగులు అందుబాటులో ఉండి స్పందన ఫిర్యాదు లు స్వీకరిస్తారని ఆమె తెలిపారు. రెవెన్యూ, మండల పరిషత్, హౌసింగ్, పోలీస్ శాఖలకు సంబంధించి అర్జీలను పనిదినాలలో సచివాలయానికి వెళ్లి ఇవ్వొచ్చని తెలిపారు. అక్కడ సమస్య పరిష్కారం కాకపోతే డివిజన్ పరిధిలోని అధికారులకు, అక్కడా పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అర్జీలు సమర్పించాలని తెలిపారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ సచివాలయాల్లో మాత్రమే పరిష్కరించుకోవాలని తెలిపారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

ముద్దనూరు : మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 6 గంటలనుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నేడు స్థానిక కొత్తకొట్టాల వీధిలో జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

లేగదూడల ప్రదర్శన

పెండ్లిమర్రి : మండలంలోని నందిమండలం గ్రామంలో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎల్‌డీఏ డిప్యూటీ డైరెక్టర్ రమేష్ హాజరై మాట్లాడారు. పశువుల పెంపకంపై రైతుల్లో పోటీతత్వం పెరగాలనే ఆలోచనతోనే లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పెయ్యదూడల పుట్టుకకు అవసరమైన వీర్యాన్ని రాయితీపై ఇస్తుందన్నారు. కార్యక్రమంలో పశుసంవర్థకశాఖ ఏడీ లక్ష్మీదేవి, పశువైద్యాధికారులు శివరామిరెడ్డి, మాధవిలత, రైతులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిపై దృష్టి సారించండి

పెండ్లిమర్రి : వేసవిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీపీ ఎం.వరలక్ష్మి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో గురువారం ఎంపీపీ మాచునూరు వరలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ముందస్తుగా తాగునీటి సమస్యలు ఏర్పడే గ్రామాలను గుర్తించాలన్నారు. ఎక్కడైన మోటార్లు మరమ్మతులకు గురైతే తక్షణం అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ పి.బాలయ్య మాట్లాడుతూ మండల సమగ్రాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. అనంతరం మండలస్థాయి అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. కొన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ట్రాన్స్‌కో ఏఈకి సర్పంచ్‌లు విన్నవించారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, ఎంపీడీఓ అల్తాఫ్ హుస్సేన్, తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలతో లబ్ధి

ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి



వృద్ధుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

ముద్దనూరు : అర్హులందరికీ నిష్పక్షపాతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సక్షేమపథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం ముద్దనూరు కూరగాయల మార్కెట్ రహదారి, బాలుర ఉన్న తపాళశాల వీధిలో మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డితో కలసి ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముద్దనూరు పంచాయతీ పరిధిలో సంక్షేమ పథకాల అమలుతో పాటు సిమెంటు రోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు మంజూరు కాకుంటే అధికారులు వారి అర్జీలను పరిశీలించి అర్హులైన వారందరికీ పథకాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఇంద్రాణి, పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, పార్టీ నాయకులు సుమంత్, వరదారెడ్డి, గుర్రప్ప, పుల్లయ్య, కుమారస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అవినాష్‌రెడ్డిపై అభాండాలు మోపడం అవివేకం



విలేకరులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ, మండల కన్వీనర్, తదితరులు

వేంపల్లె : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై టీడీపీ నాయకులు అభాండాలు మోపడం అవివేకమని వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డిలు మండిపడ్డారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తమ పార్టీ పూర్తిగా ఖండిస్తోందన్నారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అరెస్టు తప్పదని చెప్పడం విడ్డూరమన్నారు. బీటెక్ రవి ఏమైనా సీబీఐ ప్రతినిధా లేక జ్యుడీషియల్ కోర్టు ప్రతినిధా అని వారు ఘాటుగా ప్రశ్నించారు. సీబీఐ వ్యవస్థను మేనేజ్ చేసే కెపాసిటీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందోమోనని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అపవాదం మోపి వైఎస్ కుటుంబంపై చిన్నచూపు చేయడం అవివేకమవుతుందన్నారు. నిజం నిలకడగా తెలుస్తుందని, ఆ నిజం బయటపడినప్పుడు తమ నాయకుడు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మరింత మెజార్టీ సాధిస్తుందని టీడీపీ నాయకుల ఆశలు అడియాశలు కాక తప్పదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగాయత్రి, డైరెక్టర్ మునీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు రవిశంకర్‌గౌడ్, జయరాములు, ఖదిరుల్లా, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీసాయిచైతన్య విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులతో కళాశాల కరస్పాండెంట్, తదితరులు

పులివెందుల : ఇంటర్ ఫలితాల్లో పులివెందులకు చెందిన శ్రీసాయిచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గురువారం కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపీసీ విభాగంలో సాయి కల్పన 979 మార్కులు, ఎంపీసీ విభాగంలో జయంత్‌కుమార్ 966 మార్కులు, సీఈసీ విభాగంలో రిహానా 943 మార్కులు, ఎంఈసీ విభాగంలో చంద్రిక 929 మార్కులు సాధించారన్నారు. అలాగే జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో దీవెన 454, బైపీసీ విభాగంలో ప్రియానందిని 414 మార్కులు సాధించారన్నారు. విద్యార్థుల ప్రతిభపట్ల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

ఖాతాదారుల శ్రేయస్సే యూనియన్ బ్యాంక్ లక్ష్యం



యూనియన్ బ్యాంక్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న బ్యాంక్ అధికారులు

చక్రాయపేట : ఎల్లవేళలా ఖాతాదారుల శ్రేయస్సే లక్ష్యంగా యూనియన్ బ్యాంక్ పనిచేస్తోందని బ్యాంక్ జనరల్ మేనేజర్ నవనీత్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని సురభి గ్రామం నాగలగుట్టపల్లెలో యూనియన్ బ్యాంక్ నూతన భవనంతో పాటు ఏటీఎం కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం యూనియన్ బ్యాంక్ సేవలు విస్తరింప చేశామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రీజనల్ హెడ్ భాస్కర్, డిప్యూటీ రీజనల్ హెడ్ సుధాకరరావు, ఎల్డీం దుర్గాప్రసాద్, బ్రాంచ్ మేనేజరు సురేష్, తహసీల్దారు రాజసింహనరేంద్ర, ఎంపీడీఓ శివారెడ్డి, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా ఉన్న జనుము విత్తనాలు



విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు

చెన్నూరు : మండలంలో మొదటి విడతగా 18 క్వింటాళ్ల జనుములు, విత్తనాలు రైతులకు పంపిణీ చేసేందుకు రైతు భరోసా కేంద్రంలో సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి శ్రీదేవి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రామనపల్లెలో 10 క్వింటాళ్లు, చెన్నూరు రైతు భరోసా కేంద్రంలో 5 క్వింటాళ్లు, కనపర్తి రైతు భరోసా కేంద్రంలో 3 క్వింటాళ్ల జనుము విత్తనాలు రైతులకు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. కేజీ జనుము ధర రూ.84 ఉండగా రైతు వాటా రూ.42, సబ్సిడీ రూ.42గా ఉందన్నారు. రైతుకు ఉన్న విస్తీర్ణాన్ని బట్టి ఎకరాకు 10 కిలోల చొప్పున గరిష్టంగా 50 కిలోలు వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కడప సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్బారెడ్డి చెన్నూరు గ్రామంలో రైతులకు జనుము విత్తనాలు అందజేసి పంపిణీని ప్రారంభించారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఫోన్ నెంబరు, ఆధార్‌తో రైతు భరోసా కేంద్రానికి వచ్చి పొందాలని ఆమె తెలిపారు. అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకునే రైతులు ఈనెల 30వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ చరణ్‌కుమార్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, సృజన పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా



ప్రతిభ చూపిన విద్యార్థినులతో ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు



వేంపల్లె : ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న ప్రిన్సిపాల్

పులివెందుల రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో జిల్లాస్థాయిలో రెండవ స్థానంలో నిలిచి బాలికలు హవా కొనసాగించారని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య తెలిపారు. గురువారం స్థానిక కళాశాలలో విద్యార్థినులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థినుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గణేష్, రామసుబ్బయ, నాగేంద్రమ్మ, బాలయ్య, దస్తగిరి, జయశ్రీ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థినుల ప్రతిభ

సీనియర్ ఇంటర్ ఫలితాలో ఎంపీసీ విభాగంలో విశ్వవతి 926, స్నేహలత 923, ఫ్లోరోకెరెన్ 921 మార్కులు.. బైపీసీ విభాగంలో పూజితారెడ్డి 966, పూజిత 951, అరెహన 936 మార్కులు, సీఈసీ విభాగంలో రేఖ 952, సమీరా 944, అర్షియా 925 మార్కులు.. హెచ్‌సీ విభాగంలో మోహన రూప 888, అఖిల 870, మేఘన 813 మార్కులు సాధించారు. అలాగే జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో పవిత్ర 458, సత్య 422 మార్కులు.. బైపీసీ విభాగంలో జబీమ్ 410, కౌసర్ 406 మార్కులు.. సీఈఈ విభాగంలో అమూల్య 467, అఖిల 455, రాధిక 452 మార్కులు, హెచ్ఈసీ విభాగంలో హుమైక 400 మార్కులు సాధించారు. వీరి ప్రతిభపట్ల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఉర్దూ కళాశాల విద్యార్థుల ప్రతిభ

వేంపల్లె : ఇంటర్ ఫలితాల్లో వేంపల్లె ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.హబీబుల్లా హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. అనంతరం వారికి బహుమతులను ప్రదానం చేశారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో ఎస్.సమీరా 948 మార్కులు, ఎస్.ఆయిషా 938 మార్కులు, ఎస్.నఫీసా 911 మార్కులు.. అలాగే బైపీసీ విభాగంలో అర్షద్ హుస్సేన్ 881, ఎస్.మహమ్మద్ ఇషాక్ 796 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో బీఎస్ సనా అఫ్రీన్ 397, ముబీనా పర్వీన్ 397 మార్కులు.. బైపీసీ విభాగంలో రఫియా సబ్రీన్ 378 మార్కులు.. సీఈసీ విభాగంలో ఎస్.ఎన్.షాహీన్ 322 మార్కులు సాధించారు. వీరి ప్రతిభపట్ల ప్రిన్సిపల్‌తోపాటు అధ్యాపకులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

లింగాల : మండలంలోని బాలయోగి ప్రతిభా గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 71, లింగాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 55 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ కోనేటి రామచంద్రన్, రాజశేఖరరెడ్డిలు తెలిపారు. ప్రతిభా గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 22 శాతం, లింగాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 33 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే బాలయోగి ప్రతిభా గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో అనూష 967 మార్కులు, ఎంపీసీలో సుబ్బకేశమ్మ 884 మార్కులు సాధించారన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం హెచ్ఈసీలో తప్పెట సునీల్ 500 మార్కులకు గాను 481 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారన్నారు. సీఈసీకి చెందిన చౌడం హరిసాయికి 462, గంజికుంట భార్గవ్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 449 మార్కులు, మద్దెలి విజయకుమార్ బైపీసీలో 440కు 424 మార్కులు సాధించారన్నారు.

బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన బాలికలు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షల ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ తెలిపారు. ద్వితీయ ఎంపీసీలో జి.చాందిని 951 మార్కులు, కీర్తి 926, పి.లక్ష్మి 922 మార్కులు సాధించారన్నారు. ఎంపీసీలో వి.మానస 954, ఏ.కావేరి 886, బి.శాంతి 836 మార్కులు సాధించారని ఆయన తెలిపారు.

తొండూరు విద్యార్థుల ప్రతిభ




కీర్తన



అర్షిత

తొండూరు : స్థానిక బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో ఎస్.కీర్తన 963 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. అలాగే అర్షిత, గాయత్రిలు 939 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే ఇంటర్ జూనియర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో షణ్ముకి 450 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. అలాగే సి.నాగచౌడేశ్వరి 422 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ తులశమ్మ తెలిపారు.

వల్లూరులో..



సాయిలత

వల్లూరు : స్థానిక ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 86 మంది విద్యార్థులు హాజరు కాగా 41 మంది ఉత్తీర్ణులయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌బాబు తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 97 మంది విద్యార్థులు హాజరు కాగా 46 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థిని సాయిలత 912 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీ విభాగంలో గౌతమ్ 884 మార్కులు, మౌనిక 816 మార్కులు సాధించారు. సిఈసీలో రేణుశ్రీ 848 మార్కులు, రేష్మ 838 మార్కులు, సాధించారు. ప్రథమ సంవత్సరం సిఈసీలో అంజుశ్రీ 440 మార్కులు, ఎంపీసీలో పూజ 398 మార్కులు, అలీమా 364 మార్కులు, బైపీసీలో రసూల్ బీ 322 మార్కులు, ఎంఈసీ నుంచి రంగమ్మ 348 మార్కులు సాధించారు.